ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 08.05.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు కొడంగల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

2. వరంగల్ జిల్లా, అశోక్ నగర్ సమీపంలోని ప్రాచీన ఆలయం కూల్చివేతపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆలయాన్ని ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని మంత్రి డిమాండ్ చేశారు.

3. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈనెల 10న నిర్వహించనున్న ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభ ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి 12 లక్షల కోట్లు కేటాయించిందననీ మంత్రి పేర్కొన్నారు.

4. ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కేంద్రాలు వాక్‌థాన్‌లను ఘనంగా నిర్వహించాయి.

**రేవంత్ రెడ్డి కొంగల్ పర్యటన**

ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తారు. కాసేపటి క్రితమే కొడంగల్ చేరుకొన్న సీఎం రేవంత్ రెడ్డి కి జిల్లా ఉన్నతాధికారులు, నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరితో కలిసి ఆయన 430

పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ అభివృద్ధి పనుల అనంతరం ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్నారు.

డెస్క్

<u>**జనగణన**</u>

రాష్ట్ర వ్యాప్తంగా జనగననణపై అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు జిల్లా కలెక్టర్లు చేపట్టారు. ఇందులో భాగంగా ఇవాళ నాగర్ కర్నూల్, రాజన్న సిరిసిల్ల జిల్లా, ములుగు జిల్లా, నల్గొండ జిల్లా, జనగామ, ఆసిఫాబాద్ జిల్లాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. జన గణన-2027లో భాగంగా స్వీయ గణన నమోదు చేసుకోవడానికి ఈనెల 10వ తేదీ చివరి అవకాశమని, ప్రజలు స్వీయ గణనలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్లు పిలుపునిచ్చారు.

పిటిసి, నాగర్ కర్నూల్, ములుగు, ఆసిఫాబాద్, జనగామ, నల్గొండ, సిరిసిల్ల

**కేటీఆర్**

భారతదేశపు తొలి స్పేస్-టెక్ యూనికార్న్‌గా నిలిచిన హైదరాబాద్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ బృందానికి BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అభినందనలు తెలిపారు. ఈ ఘనత తెలంగాణ స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు గర్వకారణమని, భారతీయ ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు.

**డెస్క్**

**బండి సంజయ్**

వరంగల్ జిల్లా అశోక్ నగర్ సమీపంలోని ప్రాచీన ఆలయం కూల్చివేతపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వర్గం ఓట్ల కోసం ఆలయాలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే కూల్చివేసిన ఆలయాన్ని ప్రభుత్వం

పునరుద్ధరించాలని, లేనిపక్షంలో తదుపరి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు.

డెస్క్

**<u>కులాల పేర్లు మార్పు</u>**

తెలంగాణ ప్రభుత్వం బీసీ జాబితాలోని పలు కులాల పేర్లను మారుస్తూ, గౌరవప్రదమైన పర్యాయపదాలను జోడిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ కమిషన్ సిఫార్సుల మేరకు గ్రూప్-ఏ, గ్రూప్-డి విభాగాల్లోని అసభ్యకర పదాలను తొలగించి, రికార్డుల్లో మార్పులు చేపట్టింది. ముఖ్యంగా దొమ్మరను గడ వంశీయగా, పిచ్చకుంట్లని వంశ రాజ్‌గా, బుడబుక్కలను శివ క్షత్రియగా మార్చారు. అలాగే ధోబీ, తమ్మలి, మేరు వంటి పదాలను చేర్చడం ద్వారా ఆయా వర్గాలకు సామాజిక గౌరవం కల్పించారు. ప్రభుత్వ రికార్డుల్లో తక్షణమే అమల్లోకి వచ్చే ఈ మార్పులు విద్యార్థులు, ఉద్యోగార్థులకు తమ సామాజిక గుర్తింపును మరింత గౌరవప్రదంగా చాటుకునేలా దోహదపడనున్నాయి.

**డెస్క్**

**వివేక్ వెంకటస్వామి**

రాష్ట్రంలో ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిన్న రాత్రి కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. రైతులు పండించిన పంటలు చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. మండుతున్న ఎండలు, పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడిందన్నారు.

**<u>బైట్ - వివేక్ వెంకటస్వామి</u>**

**పీటీసీ - మంచిర్యాల**

**ఆకాశవాణి వాకథాన్ విజయవంతం**

ఆకాశవాణి ప్రసారాలు మొదలై 90 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సంధర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ ఈ ఉదయం వాకథాన్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దూరదర్శన్ యాదగిరి డిడిజీ (ఈ) ఎన్వీ రవణ మాట్లాడుతూ... ఆకాశవాణి కార్యక్రమాలు ప్రాచీన భారతీయ సంస్కృతి, కళలు, కళారూపాలను, సాహిత్యాన్ని పరిరక్షిస్తునే నిత్య నూతన రూపకల్పనతో ప్రజలను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. అంతకుముందు ఆకాశవాణి తెలంగాణ క్లస్టర్ హెడ్, DDG (E) హరి సింగ్, ఎన్వీ రమణ జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. బషీర్ బాగ్, సెక్రేటేరియట్ మీదుగా సాగిన ఈ వాకథాన్ తిరిగి ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంగణంలో ముగిసింది. ఈ సందర్భంగా హరి సింగ్ మాట్లాడుతూ... దేశ ప్రజలకి తరతరాలుగా ఆకాశవాణి అందిస్తున్న సేవలని వివరించారు. బహుజన హితాయ బహుజన సుఖాయ నినాదంతో అందరి శ్రేయస్సు, అభివృద్ధి ధ్యేయంగా ఆకాశవాణి తమ ప్రసారాలు అందిస్తుందన్నారు. దేశ ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని గత 132 నెలలుగా హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లో ప్రసారం చేస్తూ ప్రజలకి మరింత చేరువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వార్తా విభాగ అధిపతి శ్రీనివాస మహేష్, ఆకాశవాణి సహాయ సంచాలకులు, రాం గోపాల్, నిహార, సీమా కుమారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డెస్క్

**ఆకాశవాణి 90 వసంతాలు - కొత్తగూడెం**

ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం ఉద్యోగులు ఈరోజు ఉదయం వాకథాన్ నిర్వహించారు. ఆకాశవాణి కార్యాలయం నుంచి రామవరం సెంటర్ వరకు ఆకాశవాణి సిబ్బంది ఉత్సాహంగా వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. 90 ఏళ్లుగా ప్రజలకు నాణ్యమైన వార్తలు అందిస్తున్న ఆకాశవాణిని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆకాశవాణి

కొత్తగూడెం కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కొలిపాక శంకర్ రావు, సీనియర్ ఇంజనీర్ మాలి బాబు సింగ్ సహా ఇతర సాంకేతిక సిబ్బంది, ఆర్ జేలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

**<u>ఆకాశవాణి - ఆదిలాబాద్</u>**

ఆదిలాబాద్ ఆకాశవాణి కేంద్రం 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వాక్ థాన్‌ను కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో ఆకాశవాణి కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఆదివాసీ సంస్కృతిని కాపాడుతూ, సమాచార వారధిగా సేవలందిస్తున్న ఈ కేంద్రం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.

**పీటీసీ - ఆదిలాబాద్**

ప్రధానమంత్రి పర్యటన

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈనెల 10న నిర్వహించనున్న ప్రధానమంత్రి మోదీ బహిరంగ సభ ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో కేంద్రం తెలంగాణ అభివృద్ధికి 12 లక్షల కోట్లు కేటాయించిందని, జాతీయ రహదారుల విస్తరణతో పాటు పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపట్టిందని వివరించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిల నేతృత్వంలోని ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని విమర్శిస్తూ, తెలంగాణ సంక్షేమం కోసం డబుల్ ఇంజన్ ప్రభుత్వం అవసరమని పేర్కొన్నారు.

**డెస్క్**

**జూపల్లి కృష్ణారావు**

తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పక్కనబెట్టి కాళేశ్వరం నిర్మించడం వల్ల ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం పడిందని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి

విమర్శించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన వారు, గ్రావిటీ ద్వారా నీటిని అందించే అవకాశాన్ని గత ప్రభుత్వం కమిషన్ల కోసం కాలరాసిందని ఆరోపించారు.

**బైట్ - జూపల్లి కృష్ణారావు**

**పీటీసీ – ఆసిఫాబాద్**

**శ్రీధర్‌బాబు**

వచ్చే పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్ది, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముంబయిలో జరిగిన 'నాస్కామ్ జీసీసీ సమిట్'లో పేర్కొన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచేందుకు 'తెలంగాణ రైజింగ్ విజన్'ను రూపొందించామని వెల్లడించారు.

**డెస్క్**